www.hamsakalam.com

PRGI TGTEL/26/A3129

# హంస కలం వార్త

సంచలన తెలుగు దినపత్రిక

HAMSAKALAM VARTHA

ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి



మేడ్చల్ మల్కాజిగిరి | సెప్టెంబర్ 9 బుధవారం 2026 | సంపుటి : 1 | సంచిక : 111 | పేజీలు : 8 | వెల రూ. 4.00/- | ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి

MEDCHAL ,MALKAJGIRI | WEDNESDAY AUGUST 9 2026 | VOL:1 | ISSUE: 111 | PAGES:8 | Rs. 4:00 | EDITOR:VADLA. Madhusudan chary

## కూకట్‌పల్లిలో కబ్జాదారుల బరితెగింపు..

# దర్గాగా రోడ్డును ఆక్రమించి గేటు నిర్మాణం!



- రామాలయం టెంపుల్ రోడ్ బాగ్ అమీర్ లో ప్రజా మార్గాన్ని మింగేస్తున్న వైనం
- అడ్డగోలుగా గేటు ఏర్పాటు చేసి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- చోద్యం చూస్తున్న జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు
- సామాన్యులకైతే జేసీబీలు.. కబ్జాదారులకైతే సలాములా?
- వెంటనే అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని స్థానికుల డిమాండ్



## నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు

స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు

వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ

పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం

మోదీ కార్యక్రమానికి బుక్‌మైషో ద్వారా రిజిస్ట్రేషన్లు.. గంటలోనే సీట్లు ఫుల్

గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం

(మిగతా 2వ పేజీలో..)



## నీ తల్లిని అనలేదు.. నా తల్లిని అన్నారు..

హరీష్ రావుపై స్పీకర్ ఆగ్రహం

,హైదరాబాద్: సెప్టెంబర్ 08

రెండోరోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీ వేడిగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అసెంబ్లీ బయట జరిగిన పరిణామాలపై నేడు.. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. స్పీకర్ పై



(మిగతా 2వ పేజీలో..)

## తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ సైగ... భగ్గుమన్న డీఎంకే

తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ సైగలపై తీవ్ర వివాదం

తన సైగ ఉద్దేశపూర్వకం కాదంటూ 'ఎక్స్'లో విజయ్ వివరణ

విజయ్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించేందుకు స్పీకర్ నిరాకరణ

సభలో గౌరవం లోపించిందంటూ స్టాలిన్ వ్యాఖ్య

తమిళనాడు అసెంబ్లీలో



## 'కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'.. కేటీఆర్ సంచలన ఆరోపణలు

కాంగ్రెస్ చేపట్టిన ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి కార్యక్రమంపై కేటీఆర్ ధ్వజం

ప్రభుత్వంపై డైవర్షన్ రాజకీయాల ఆరోపణ

దళిత, గిరిజన హామీలు అమలు చేయాలని డిమాండ్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ శ్రేణులు కుట్రపూరితంగా హత్యాయ త్నం చేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని మండిపడ్డారు. ఫాంహౌస్‌కు వెళుతున్న తమను అరెస్ట్ చేసి బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ నివాస ప్రాంగణం వరకు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. తమ సొంత ఇంటికి తాము వెళుతుంటే పోలీసులు

(మిగతా 2వ పేజీలో..)



హంస కలం వార్త

# నీ తల్లిని అనలేదు.. నా తల్లిని అన్నారు..

చేసిన వ్యాఖ్యలపై తాతా మధు ఇప్పటికే విచారం వ్యక్తం చేశారని అయినా..అరెస్ట్ చేశారని హరీష్ వాపోయారు. సునీత చీరలాగడం, సబితా ఇంద్రారెడ్డి మెడ పట్టుకోవడంపై హరీష్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనలకు బాధ్యులపై చర్యలు తీసుకోరా ? అని ఫైరయ్యారు. అందుకు స్పీకర్ బదులిచ్చారు. విచారణ జరుగుతోందని, వచ్చాక చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా శాసనసభ్యులంటే సభతో పాటు తనకు కూడా గౌరవం ఉందన్నారు. అలాగే తనను అన్న మాటకు ఏం సమాధానం చెప్తావ్ హరీష్ అంటూ నిలదీశారు. సభలో ఎందుకంత ఆవేశపడుతున్నారని నిలదీశారు. నిజానికి తన తల్లిని దూషించారని, తనకు ఆవేశం ఉండాలి కానీ.. నువ్వెందుకు ఆవేశపడుతున్నావంటూ ఫైరయ్యారు. అలాగే తన తల్లిని దూషించిన దానికి సమాధానం చెప్పు హరీష్ రావు అంటూ నిలదీశారు. అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్న నేపథ్యంలో సభను 15 నిమిషాలపాటు వాయిదా వేశారు.

## 'కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'.. కేటీఆర్ సంచలన ఆరోపణలు

ఎందుకు అడ్డుకుంటున్నారో డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ శ్రేణుల దాడులను పట్టించుకోకుండా బీఆర్ఎస్ నేతలను మాత్రమే పోలీసులు లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. ప్రజల దృష్టిని ప్రభుత్వ వైఫల్యాల నుంచి మళ్లించేందుకే డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని అన్నారు. "డైవర్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ తప్ప రేవంత్‌రెడ్డికి మరో విద్య తెలియదు" అని వ్యాఖ్యానించారు.అసెంబ్లీ సమావేశాల సమయాన్ని ప్రజా సమస్యలపై ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. కేసీఆర్, బీఆర్ఎస్ నేతలను విమర్శించేందుకు సభను ఉపయోగించుకోవడం సరికాదన్నారు. ఇందుకోసం ఒక రోజు కేటాయించి.. మిగిలిన రోజుల్లో ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు.దళితులపై ప్రభుత్వానికి నిజమైన ప్రేమ ఉంటే దళిత, గిరిజన డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని కేటీఆర్ కోరారు. దళితబంధు కింద ఒక్కొక్కరికి రూ.12 లక్షలు ఇస్తామని చెప్పి.. కనీసం రూ.12 పైసలు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని.. సరైన సమయం వచ్చినప్పుడు ఈ ప్రభుత్వానికి ప్రజలే సమాధానం చెబుతారని కేటీఆర్ అన్నారు.

## తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ సైగ... భగ్గుమన్న డీఎంకే

(మొదటి పేజీ తరువాయి)



ముఖ్యమంత్రి విజయ్ చేసిన ఒక సైగ తీవ్ర రాజకీయ దుమారం రేపింది. మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌ను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు, సైగలపై డీఎంకే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది 'బాడీ షేమింగ్' కిందకే వస్తుందని ఆరోపిస్తూ ఆ పార్టీ సభ్యులు సభలో ఆందోళనకు దిగారు.సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి విజయ్ మాట్లాడుతూ, ఎమర్జెన్సీ సమయంలో 'మిసా' చట్టం కింద స్టాలిన్ అరెస్ట్ అయిన ఉదంతాన్ని ప్రస్తావించారు. ఈ క్రమంలో తన కుడి అరచేతిని దవడకు ఆనించి మాట్లాడటం వివాదాస్పదమైంది. అత్యవసర పరిస్థితి కాలంలో పోలీసుల దాడిలో స్టాలిన్ దవడ పగిలిందన్న విషయాన్ని ముఖ్యమంత్రి ఎగతాళి చేశారని డీఎంకే నేతలు ఆరోపించారు.ముఖ్యమంత్రి విజయ్ వ్యాఖ్యలను సభాపతి రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ డీఎంకే ఎమ్మెల్యేలు స్పీకర్ జేసీడీ ప్రభాకర్ చాంబర్ ఎదుట బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో మార్షల్స్ వారిని బలవంతంగా బయటకు పంపాల్సి వచ్చింది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఇతరుల శారీరక స్థితిని హేళన చేయడం అత్యంత దారుణమని సీపీఎం నేత పి. షణ్ముగం ఖండించారు.ఈ వివాదంపై ముఖ్యమంత్రి విజయ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ప్రసంగించే క్రమంలో అనుకోకుండా నా బాడీ లాంగ్వేజ్ అలా వచ్చింది తప్ప, అది ఉద్దేశపూర్వకంగా చేసింది కాదు. వ్యక్తిగతంగా ఎవరినీ కించపరిచే ఉద్దేశం నాకు లేదు. దీనిని హేళనగా భావించవద్దని కోరుతున్నాను" అని ఆయన తన పోస్టులో వివరణ ఇచ్చారు. అయితే, ముఖ్యమంత్రి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించేందుకు స్పీకర్ ప్రభాకర్ నిరాకరించారు. మరోవైపు, స్టాలిన్‌ను అసలు 'మిసా' కింద అరెస్ట్ చేయలేదని, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారనే కారణంతోనే అరెస్ట్ చేశారని రాష్ట్ర మంత్రి సీటీఆర్ నిర్మల్ కుమార్ వాదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, అసెంబ్లీ తన గౌరవ మర్యాదలను కాపాడుకుంటూ నడుస్తోందా? అని ఎం.కె. స్టాలిన్ ప్రశ్నించారు.

# నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

(మొదటి పేజీ తరువాయి)

గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు.ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు. "ఇప్పుడు మనం ఒక సంకల్పం తీసుకుందాం. వడోదరాను మళ్లీ అపరిశుభ్రంగా మారకుండా చూసుకుందాం" అని గుజరాతీలో ప్రజలను కోరారు.ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డబ్ల్యూడీఎఫ్‌సీ), కొత్త రైల్వే సేవలు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, నీటి సరఫరా వంటివి ఉన్నాయి.వడోదరా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పౌరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, మోదీ కార్యక్రమానికి 'బుక్‌మైషో' ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, గంటలోనే అందుబాటులో ఉన్న సీట్లన్నీ నిండిపోవడం, మరో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం విశేషం.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డిలపై సస్పెన్షన్ వేటు

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోవాలని శాసనసభలో తీర్మానం**

**తీర్మానాన్ని ప్రవేశపెట్టిన మంత్రి దామోదర రాజనర్సింహా**

**స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే ఇందుకు కారణం**

**కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని తీర్మానంలో డిమాండ్**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ సమావేశాల కాలం మొత్తం వారిని సస్పెండ్ చేస్తున్నట్లు మండలి ఛైర్మన్ ప్రకటించారు. అసెంబ్లీ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తాతా మధు, నవీన్ కుమార్‌లపై కాంగ్రెస్ పక్షం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

తీర్మానం ప్రవేశపెట్టిన దామోదర

స్పీకర్‌పై అగౌరవంగా మాట్లాడటంతో పాటు, అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ నేతల ప్రవర్తనపై ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రి దామోదర రాజనర్సింహ శాసనసభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత కేసీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ, ఎస్సీల చరిత్ర జాతీయ ఆత్మగౌరవంతో ముడిపడి ఉందని, దానిని కేవలం ఒక సామాజిక వర్గానికే పరిమితం చేయకూడదని అన్నారు. ప్రజాస్వామ్యంలో



గెలుపోటములు సహజమని, కానీ రాజ్యాంగబద్ధమైన పదవులను, వ్యవస్థలను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంటుందని స్పష్టం చేశారు. "స్పీకర్ పదవి ఏ ఒక్క కులానికో, మతానికో సంబంధించినది కాదు. ఆ అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిని అవమానించడం క్షమించరా ని నేరం" అని ఆయన వ్యాఖ్యానించారు. అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నేతల అహంకారం తగ్గలేదని, ప్రజాజీవితంలో ఉన్నవారు బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. మంత్రి దామోదర ప్రవేశపెట్టిన తీర్మానానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పూర్తి మద్దతు తెలిపారు. రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీలో ఈ తీర్మానం ఆమోదం పొందిన అనంతరం, అధికారిక కాపీని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి పంపించారు. దీంతో నిబంధనలు ఉల్లంఘించిన ఇద్దరు ఎమ్మెల్సీలపై మండలిలో చర్యలు తీసుకున్నారు.

# కూకట్‌పల్లిలో కబ్జాదారుల బరితెగింపు.. దర్జాగా రోడ్డును ఆక్రమించి గేటు నిర్మాణం!

( సెప్టెంబర్-8 హంస కలంవార్త )

కూకట్‌పల్లి సుమిత్ర నగర్ సర్కిల్ లిరామాలయం టెంపుల్ రోడ్ బాగ్ అమీర్ లో పరిధిలో కబ్జాదారుల ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు పాగా వేస్తున్న అక్రమార్కులు.. ఇప్పుడు ఏకంగా ప్రజలు నడిచే రోడ్లనే మింగేస్తున్నారు. ఒక కబ్జాదారుడు బరితెగించి, ప్రజా మార్గాన్ని (రోడ్డును) ఆక్రమించి దర్జాగా గేటు నిర్మించడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి అక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయని కాలనీవాసులు మండిపడుతున్నారు.

**రోడ్డుపై గేటు.. ప్రజలకు తిప్పలు:**

లో నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే రోడ్డును ఆనుకుని ఉన్న స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా, ఎవరూ అడ్డుచెప్పరన్న ధీమాతో సదరు కబ్జాదారుడు ఏకంగా రోడ్డు పైనే గేటు ఏర్పాటు చేశాడు. దీనివల్ల ఆ మార్గంలో వెళ్లే వాహనదారులకు, స్థానికులకు, అత్యవసర సమయాల్లో అంబులెన్స్, ఫైర్ ఇంజిన్ వంటివి వెళ్లడానికి తీవ్ర ఆటంకం కలుగుతోంది. ప్రశ్నించిన స్థానికులను సదరు వ్యక్తి బెదిరింపులకు గురిచేస్తున్నట్లు సమాచారం. ఇంత బహిరంగంగా రోడ్డును కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్నా.. కూకట్‌పల్లి జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**అధికారుల మౌనం వెనుక మతలబు ఏంటి?**

సామాన్యులు తమ సొంత స్థలంలో చిన్న రేకుల షెడ్డు వేసుకున్నా వాలిపోయే టౌన్ ప్లానింగ్ అధికారులు.. ఇంత పెద్ద రోడ్డు కబ్జా జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల జేబులు నిండటం వల్లే ఈ అక్రమ నిర్మాణాన్ని చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

**వెంటనే కూల్చివేయాలి:**

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ తక్షణమే లిరామాలయం టెంపుల్ రోడ్ బాగ్ అమీర్ లో జరుగుతున్న ఈ రోడ్డు కబ్జాపై దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డును ఆక్రమించి వేసిన ఆ అక్రమ గేటును వెంటనే జేసీబీలతో కూల్చివేసి, కబ్జాదారుడిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించని పక్షంలో కాలనీవాసులంతా ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

హంస కలం వార్త



# గణేష్ మండప నిర్వాహకులు నిబంధనలు పాటించాలి







( సెప్టెంబర్-8- హంస కలంవార్త )

శాంతియుతంగా, సురక్షితంగా వేడుకలు నిర్వహించాలి: బాలానగర్ పోలీసులు బాలానగర్: వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని బాలానగర్ పోలీసులు సూచించారు. ఈ మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండప నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. ప్రతి గణేష్ మండప నిర్వాహకుడు సంబంధిత శాఖలకు ముందస్తుగా ఇంటిమేషన్ ఇవ్వడంతో పాటు, మండపం ప్రధాన నిర్వాహకులు, కమిటీ సభ్యుల పేర్లు, మొబైల్ నంబర్లు, చిరునామా వివరాలను పోలీసులకు అందజేయాలని సూచించారు. అనుమతించిన పరిమితికి మించి విగ్రహాన్ని ఏర్పాటు చేయరాదని, మండపం ఏర్పాటు చేసే ప్రాంతంలో విద్యుత్ తీగలు, మెట్రో, ఫ్లైఓవర్లు తదితర అంశాలను ముందుగానే పరిశీలించాలని తెలిపారు.విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వేలాడే వైర్లు, అక్రమ విద్యుత్ కనెక్షన్లకు తావులేకుండా చూడాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ఫైర్ సేఫ్టీ పరికరాలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. మండపం లోపల, ప్రవేశ ద్వారం, బయట పరిసరాలను కవర్ చేసే విధంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల వద్ద బాధ్యతాయుతమైన వాలంటీర్లను ఏర్పాటు చేసి, 24 గంటల పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీసులు తెలిపారు. మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మండపాల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని, ముఖ్యంగా అంబులెన్స్, ఫైర్ ఇంజిన్, పోలీస్ వాహనాలకు ఎలాంటి ఆటంకం లేకుండా మార్గాన్ని ఖాళీగా ఉంచాలని స్పష్టం చేశారు. లౌడ్‌స్పీకర్లను అనుమతించిన సమయాల్లోనే వినియోగించాలని, మద్యం, మత్తు పదార్థాలు మరియు ఆయుధాలకు మండపాల వద్ద ఎలాంటి అవకాశం ఇవ్వకూడదని పోలీసులు హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడరాదని, సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, పుకార్లు ప్రచారం చేయకూడదని సూచించారు. నిమజ్జన ఊరేగింపుపై ప్రత్యేక సూచనలు గణేష్ నిమజ్జన ఊరేగింపును పోలీసులు సూచించిన మార్గం, సమయం ప్రకారమే నిర్వహించాలని తెలిపారు. నిర్దేశించిన/సమాచారం ఇచ్చిన ప్రదేశాల్లోనే వినాయక విగ్రహాల నిమజ్జనం చేయాలని సూచించారు. విగ్రహాలను తరలించే వాహనం మంచి కండిషన్‌లో ఉండాలని, విద్యుత్ తీగల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. నిమజ్జన సమయంలో క్రేన్, నిమజ్జన ఏర్పాట్ల విషయంలో పోలీసులు, సిఎంసీ మరియు ఇతర అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే 112కు సమాచారం అందించాలని సూచించారు. మండప నిర్వాహకులు సంబంధిత ఎస్ హెచ్ ఓ , ఎస్ఐ, పిసి తో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని పోలీసులు కోరారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సూచించారు.

డీజే , ప్యాడ్, బ్యాండ్ లపై కఠిన హెచ్చరిక

గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు డీజే మరియు ప్యాడ్ బ్యాండ్ నిషేధించబడినట్లు బాలానగర్ పోలీసులు స్పష్టం చేశారు. నిషేధం ఉన్నప్పటికీ వాటిని వినియోగించినట్లయితే మండప నిర్వాహకులు, సంబంధిత ఓనర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ బాలానగర్ పోలీసులకు మండప నిర్వాహకులు సంపూర్ణ సహకారం అందించాలని బాలానగర్ ఎస్ హెచ్ ఓ కోరారు.

# ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలను ఖండిస్తూ ఆల్విన్ కాలనీ డివిజన్లో నిరసన ర్యాలీ





( సెప్టెంబర్-8 హంస కలంవార్త )

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను ఉద్దేశించి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆల్విన్ కాలనీ డివిజన్ మరియు శంషిగూడ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.గోపాల్ ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులతో కలిసి ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తాలో ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మను తో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డి గోపాల్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజాస్వామ్యమన్న దళితులన్న గౌరవం లేదని వారి ఇష్టానుసారంగా ఎవరిని పడితే వారిని దూషించడం అలవాటైపోయిందని కనీసం శాసనసభ స్పీకర్ అనే మర్యాద కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల తీరు మారకపోతే వారికి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోశెట్టి గౌడ్. సుధాకర్. అగ్రవాసు. యాదగిరి. మహేష్. కలీం. కే మల్లేష్. రాజు గౌడ్. శ్రీను. మల్లేష్. రాజు. గిరి. అంజలి. మరియు దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సైబరాబాద్ పోలీసుల ప్రజా ప్రవర్తనపై అవగాహన కార్యక్రమం..!

( సెప్టెంబర్-8 హంస కలంవార్త )



సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్ (హిజ్రా) సమాజానికి చెందిన పెద్దలు, నాయకులను పోలీసులు పిలిపించి ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పోలీసులు వారికి పలు సూచనలు చేశారు. ప్రజలను, దుకాణ యజమానులను డబ్బుల కోసం వేధించకూడదని సూచించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ప్రజలకు ఇబ్బంది, అసౌకర్యం కలిగించే విధంగా వ్యవహరించకూడదని తెలిపారు. ప్రశాంతంగా, క్రమశిక్షణతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రవర్తించాలని సూచించారు. గృహప్రవేశాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా డబ్బులు డిమాండ్ చేయకూడదని స్పష్టం చేశారు. ఈ సూచనలను ఉల్లంఘించినా, లేదా ఎలాంటి అవాంఛనీయ కార్యకలాపాలకు పాల్పడినా చట్ట ప్రకారం కఠినమైన న్యాయ చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు...

## నిన్న జరిగిన సంఘటన పై సభలో క్షమాపణ చెప్తారు అనుకున్నాం

**వాస్తవానికి మైక్ ఇవ్వద్దు**

**నేను స్పీకర్ గా నాలుగు వైపుల చూస్తున్న**

( సెప్టెంబర్-8 హంస కలంవార్త ).



ప్రజా స్వామ్య బద్ధంగా ఉండాలి అనేది నా ఆలోచన హరీష్ కి మైక్ ఇస్తే క్షమాపణ చెప్తారు అనుకున్న . కానీ డైవర్షన్ చేసే పనిలో ఉన్నారు అందుకే కోపం అవ్వాల్సి వస్తుంది కడియం శ్రీహరి నీ ప్యానెల్ స్పీకర్ గా పెడుతున్నాం సబితమ్మ కి నాకు గతంలో యుద్ధం జరిగేది కానీ అప్పట్లో మేం ఎప్పుడూ అలా మేం అనుకోలేదు హరీష్ పదేళ్లు సభలో మంత్రిగా చేశారు ఆయన కూడా కనీసం రెస్పాండ్ కాకుంటే ఎలా స్పీకర్ పరిధి కాదు అంటే ఎలా పబ్లిక్ గార్డెన్స్ నుండి మా పరిధే నేనే చర్యలు తీసుకోవచ్చు కౌశిక్ రెడ్డి నీ.. ఇద్దరు ఎమ్మెల్సీ లను సస్పెండ్ చేసి పంపవచ్చు కానీ అలా చేయడం పద్ధతి కాదు కాంగ్రెస్ విధానం లో అలా ఉండదు.కేటీఆర్..కౌశిక్ రెడ్డి పోలీసులను కొట్టే వీడియో లు కనిపించాయి మహిళా ఎం ఎల్ ఏ ల ఇష్యూ లో సీఎం కూడా సీరియస్ గా ఉన్నారు.నివేదిక తెప్పించి చర్యలు తీసుకుంటాం కేసీఆర్ పెట్టిన సభ నిబంధనలు మేం అమలు చేస్తున్నాం వాళ్ళు పెట్టిన రూల్స్ రాహుల్ గాంధీ ప్లకార్డులు తీసుకుని వెళ్తే స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు ప్లకార్డులు ఇచ్చేశారు రాహుల్ గాంధీ సభ ప్రారంభం అవ్వడానికి ముందు ఎల్పీ నేతలకు కాల్ చేస్తా కేసీఆర్ కి ఫోన్ చేసి మాట్లాడిన సభకు రండి అని చెప్పా ఆరోగ్యం సహకరించట్లేదు అని చెప్పారు. ప్యానెల్ స్పీకర్ గా కడియం ను పెడుతున్నాం ఇవాళ నేను సభకు దూరంగా ఉంటున్న..!

**కళ్ల ముందే కెమెరాలు ఉన్నాయి. మీడియా ఉంది. పోలీసులు, ప్రభుత్వ అధికారులు, శాసనసభ్యులు, పార్టీ నాయకులు, గుమిగూడిన కార్యకర్తలు ఉన్నారు.**

( సెప్టెంబర్-8 హంస కలంవార్త )





ఇ ం త్ వ ు ం ది సమక్షంలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసుపై దౌర్జన్యం చేయడం, దుర్భాషలాడడం, కాలర్ పట్టుకుని కొట్టేందుకు వెళ్లడం... రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం అ ం ద్ ం ్ ా చ ూ శా ర ు. గు వు ూ స్తా తెలంగాణ, మీ తొత్తు మీడియాలకు ఇవేమీ కనిపించకపోయినా... వాస్తవాన్ని మాత్రమే చూపించే మీడియా సంస్థలు, సోషల్ మీడియా పేజీలు మాత్రం అసలు నిజాన్ని బట్టబయలు చేశాయి.. కేటీఆర్!“ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే” అన్నట్టుగా... మీరే పోలీసుపై దాడి చేసి, మళ్లీ మీకే దెబ్బ తగిలిందంటూ మీడియా ముందు చూపించేందుకు ఇంజెక్షన్లు తీసుకునే డ్రామాలా? ఎన్నాళ్లు ఈ డ్రామా బ్రతుకు?పదేళ్ల పాటు లేని అభివృద్ధిని ఉన్నట్టుగా ప్రజలను నమ్మించినంత సులువు కాదు... ప్రజా ప్రభుత్వ పాలనలో మీ అబద్ధాలను నిజాలుగా నమ్మించడం.బాహాటంగా పట్టుబడిన తర్వాత కూడా “అక్రమ అరెస్టులు, నిర్బంధాలు” అంటూ నీతి కబుర్లు చెప్పడం మీ రాజకీయ వికృత చేష్టలకు నిదర్శనం. ఒకవైపు, నువ్విచ్చిన అలుసుతో ఎమ్మెల్సీ నవీన్ రెచ్చిపోయి ఏకంగా పోలీసు కాలర్ పట్టుకుని రౌడీలా ప్రవర్తిస్తే... మర

హంస కలం వార్త

# హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సాయి ప్రశాంత్ నగర్ కాలనీ ,





( సెప్టెంబర్-8 హంస కలంవార్త )

శ్రీరామ్ నగర్ కాలనీ కృష్ణవేణి నగర్ లలో కాలనీ వాసులు కోరిక మేరకు హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారులు మరియు కాలనీ వాసులతో కలిసి పలు సమస్యలపై పాదయాత్ర చేపట్టిన హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వాటర్ సమస్యపై అధికారులకు పలు సూచనలు చేశారు రాత్రి సమయంలో వాటర్ సప్లై చేస్తున్నారని తమ దృష్టికి తీసుకురాగా అధికారులకు నిర్ణీత సమయంలో మంచినీటి సరఫరా ఉండాలని తెలియజేశారు సాయి ప్రశాంత్ నగర్ లో ఎత్తైన ప్రదేశంలో వాటర్ పైపుల అవసరం గుర్తించి అధికారులకు తక్షణం వాటర్ లైన్ వేయాల్సిందిగా సూచించారు ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ విలియం ప్రకాష్ , అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు

# కేసీఆర్ ఫాంహౌస్ వద్ద హైటెన్షన్.. కాంగ్రెస్ శ్రేణుల ముట్టడి యత్నం

సిద్దిపేట, ( సెప్టెంబర్-8 హంస కలంవార్త )

గజ్వేల్ నియోజకవర్గంలోని మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు డప్పు చప్పుళ్లతో ఫాంహౌస్ ముట్టడికి యత్నించారు. దీంతో వారిని ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకుంటున్నారు. ఎర్రవెల్లి ఫాంహౌస్ వద్ద వెయ్యి డప్పులతో చావు డప్పు కొడతామంటూ కాంగ్రెస్ నేతలు ఇచ్చిన పిలుపుతో పోలీసులు అలర్ట్ అయ్యారు. కేసీఆర్ ఫాంహౌస్ వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. చెక్‌పోస్ట్‌లు పెట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫాంహౌస్‌కు వస్తున్న కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకుంటున్నారు.

**ఫాంహౌస్‌కు బయలుదేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..**

మరోవైపు ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బయలుదేరారు. అసెంబ్లీ నుంచి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఆధ్వర్యంలో గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు ఫాంహౌస్‌కు పయనమయ్యారు. కేసీఆర్ చావును కోరుకుంటున్నామంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు, ఫాంహౌస్‌కు వెళ్తోన్న పలువురు బీఆర్ఎస్ నేతలను బొల్లారం చౌరస్తాలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాగ్వివాదానికి దిగారు. 'మా ఇంటికి మేము వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారంటూ' ఫైర్ అయ్యారు. అటు కాంగ్రెస్ నేతలు, ఇటు బీఆర్ఎస్ నేతలు ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు చేరుకుంటున్న నేపథ్యంలో ఏం జరుగుతుందనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది..




# 1000 వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపిన మహిళ ఎమ్మెల్యేలపై అసెంబ్లీ సాక్షిగా జరిగిన దాడిని నిరసిస్తూ మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ









( సెప్టెంబర్-8 హంస కలంవార్త ),

సీనియర్ నాయకులు న్యాయవాది సిందం శ్రీకాంత్ యాదవ్ గార్ల తో కలిసి అంబేద్కర్ కి వినతిపత్రం ఇచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 1000 రోజులైనా పథకాలు అమలు చేయడంలో వైఫల్యం చెందిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి నా కాంగ్రెస్ ఇప్పుడు హామీలను నెరవేర్చకపోవడం ప్రజలను మోసం చేసినట్టే అని అన్నారు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల ఓట్లతో ఎన్నుకోబడినటువంటి ప్రజా ప్రతినిధులు, మహిళా ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రవేశిస్తుండగా వారిని అడ్డుకొని,వారి మీద భౌతిక దాడులు చేయడం దుర్మార్గమని, అనైతికమని, ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. దేశంలో రాజ్యాంగబద్ధ పాలన జరగట్లేదని రాహుల్ గాంధీ నల్ల షర్ట్ వేసు కొని నిరసన తెలుపొచ్చు కానీ తెలంగాణ అసెంబ్లీ లో నిరసన తెలుపొద్దా కాంగ్రెస్ నాయకత్వం, తెలంగాణలో ప్రతిపక్షాల గొంతు నొక్కడం కాంగ్రెస్ ద్వంద వైఖరికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలనలో వైఫల్యం అయ్యాడని, మంత్రి గా కూడా అనుభవం లేనటువంటి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసినందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని వారు విమర్శించారు. ఇప్పటి కైనా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పీకర్ ప్రసాద్ కుమార్ మహిళా ఎమ్మెల్యే లకు తెలంగాణ రాష్ట్ర మహిళలందరికీ క్షమాపణ కోరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రోజా, మమత,ఎర్రబల్లి సతీష్ రావు, అనిల్ రెడ్డి, పెద్ద భాస్కర్, పారానందు శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, కిరణ్ యాదవ్, శివరాజ్, వెంకటేష్ యాదవ్, ఎం.ఏ. ఖదీర్,సత్తార్, రాము, మురుగన్, సాదా రమేష్, సతీష్, ఆశు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు .

# మహిళా ఎం.ఎల్. ఏ ల పై అసభ్య ప్రవర్తనకు చందనగర్ లో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన

( సెప్టెంబర్-8 హంస కలంవార్త )

సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలతో పాటు తెలంగాణ మహిళలకు సి.ఎం క్షమాపణ చెప్పాలి చందానగర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద మహిళలు కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న ఆందోళన యావత్ మహిళా లోకానికి సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ ఎం.ఎల్.ఏ ల మీద ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ బొబ్బా నవతారెడ్డి





చందానగర్:

అసెంబ్లీ సాక్షిగా సీనియర్ మహిళా శాసనసభ్యులు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు, నిరసనగా చందానగర్‌లో మహిళలు కదం తొక్కారు.ప్రభుత్వ తీరుని తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం చందానగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకురాలు బొబ్బా నవతారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. న్యాయం గుడ్డిది కాదు అని చాటేలా.. కళ్లకు నల్లటి గంతలు కట్టుకుని వినూత్న రీతిలో తమ నిరసన గళాన్ని వినిపించారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తారా?

ఈ సందర్భంగా బొబ్బా నవతారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి హోదాలో ఉన్న బాధ్యతాయుతమైన వ్యక్తి.. ఎంతో అనుభవం ఉన్న సీనియర్ మహిళా నేతలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలను ఉద్దేశించి అసెంబ్లీలో చులకనగా మాట్లాడటం అత్యంత హేయమైన చర్య. ఇది కేవలం ఆ ఇద్దరు నేతలకు జరిగిన అవమానం కాదు.. యావత్ తెలంగాణ మహిళా లోకానికి జరిగిన అవమానం. మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న గౌరవం ఏంటో సీఎం ప్రవర్తన తో బట్టబయలైందని ఆమె మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు నిలదీస్తుంటే సహనంతో సమాధానం చెప్పాల్సిన ముఖ్యమంత్రి, కక్షపూరితంగా వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్యానికే చీకటి రోజని దుయ్యబట్టారు.

**బేషరతుగా క్షమాపణ చెప్పాలి..**

కళ్లకు గంతలు కట్టుకుని నిలబడిన మహిళల ఆవేదనను ఈ ప్రభుత్వం అర్థం చేసుకోవాలని బొబ్బా నవతారెడ్డి పేర్కొన్నారు. మహిళా నేతలను అవమానించేలా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి తన తప్పును తెలుసుకుని, తక్షణమే బేషరతుగా వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఎవరు మాట్లాడినా చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. సీఎం స్పందించి బహిరంగ క్షమాపణ చెప్పకపోతే, రానున్న రోజుల్లో మహిళలందరినీ ఏకతాటిపైకి తెచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వరలక్ష్మి,శభన,శరీన్, శోభ,రాధ,సీనియర్ నాయకులు కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్,సంగారెడ్డి, రాజన్న,రామకృష్ణ గౌడ్,అల్లఉద్దీన్, శివరాజ్, చందర్ రావు, గౌస్,అంజి,శేఖర్,మరియు, స్థానిక మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం









( సెప్టెంబర్-8 హంస కలంవార్త )

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తల్లిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన "తెలంగాణ అసెంబ్లీ స్పీకర్" లి గడ్డం ప్రసాద్ కుమార్‌లి తల్లిపై "బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు" చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా "రంగారెడ్డి జిల్లా సెక్రటరీ" కట్ల శేఖర్ రెడ్డి అధ్యక్షతన మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి" వి. జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో చందానగర్ డివిజన్ పరిధిలోని "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం" వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో "ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ పాల్గొని తమ మద్దతుగా నిరసన తెలిపారు.. ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులను, ముఖ్యంగా తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం తగదని తీవ్రంగా ఖండిస్తునానని ,ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ సంస్కృతి, పరస్పర బాధ్యతాయుతమైన ప్రజా చర్చ కొనసాగాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడుతున్నాము అని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజస్వామ్యని,దళితులన్న లేదని వారికి ఇష్టానుసారంగా ఎవరిని పడితే వారిని దూషించడం, శాసనసభ స్పీకర్ అనే మర్యాద కూడా లేకపోవడం సరి కాదని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇకపైన్న అయినా తీరు మారకపోతే వారికి తగిన బుద్ధి చెబుతామని, వెంటనే స్పీకర్ కి క్షమాపణ చెప్పాలని ఆయన హెచ్చరించారు.వెంటనే వారిని అరెస్ట్ చేయాలనీ చందానగర్ పోలీస్ స్టేషన్ వద్ద ఫిర్యాదు చేసి,తమ నిరసన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జులు, మహిళా కాంగ్రెస్ నాయకులు , యూత్ కాంగ్రెస్, చీూఖ×, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు మరియు టీం పట్వారీ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయటం జరిగింది....

# అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం చట్ట విరుద్ధం

**ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విఘాతం**

( సెప్టెంబర్-8 హంస కలంవార్త )

అసెంబ్లీకి వెళ్తున్న టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవడం చట్ట విరుద్ధమని, ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి బి ఆర్ యస్ పార్టీ కో ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ మెంబర్లు ఎన్నోసార్లు నల్ల దుస్తులు ధరించి పార్లమెంటుకు వెళ్లిన సందర్భాలు మర్చిపోయారా మీ నాయకునికి ఒక నీతి కాంగ్రెస్ పార్టీ హస్తాల్లో బంద్ అయినటువంటి తెలంగాణను తెచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు ఒక నీతా అన్నారు. మీరు 100 రోజుల్లో ఇస్తానన్న 420 హామీలు ఆరు గారెంటీలు వెయ్యి రోజులు (1000)గడిచిన ఇవ్వకపోవడానికి ప్రశ్నిస్తారని ఉద్దేశంతో బి ఆర్ యస్ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి రానీయొద్దని ఉద్దేశంతోటే అక్రమ అరెస్టులు చేయడం అన్యాయం అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు అయినటువంటి సునీత లక్ష్మారెడ్డి ని మరియు సబితా ఇంద్రారెడ్డి ని అవమాన పరచడం మగ పోలీసులు చీరలాగడం మెడ పట్టడం మరి నీచమైన చర్య అని ఆయన తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆయన అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులకు అసెంబ్లీలో తమ నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రస్తావించే హక్కు ఉందని, అలాంటి ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి రానీయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని ఆయన అన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రశ్నలు అడిగితే సమాధానం చెప్పాలి కానీ, వారిని అడ్డుకోవడం, అరెస్ట్ చేయడం సమస్యకు పరిష్కారం కాదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ప్రజలకు సంబంధించిన సమస్యలపై అసెంబ్లీలో సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష గొంతును అణిచివేసే ప్రయత్నం చేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును, నిరసన తెలిపే హక్కును, ప్రజల సమస్యలను సభలో ప్రస్తావించే హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు. అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వెంటనే విడుదల చేసి, ఎలాంటి ఆటంకాలు లేకుండా వారు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే అవకాశం కల్పించాలని లేకపోతే ప్రజలందరినీ చైతన్య పరిచి అసెంబ్లీని ముట్టడిస్తామని ఆయన అన్నారు.






## సెర్వైకల్ నొప్పితో బాధపడుతున్నారా?



ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. మెడలో బిగుసుకుపోవడం, భుజాలలో ఒత్తిడి, తలనొప్పి, వీపు నొప్పి వంటివి సెర్వైకల్ లక్షణాలుగా ఉండవచ్చు. సెర్వైకల్ నొప్పిని తగ్గించడానికి మీరు కొన్ని వ్యాయామాల సహాయం తీసుకోవచ్చు. ఈ వ్యాయామం మెడ బిగుసుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కండరాలను సడలిస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి నిటారుగా కూర్చోండి లేదా నిలబడండి. ఆ తర్వాత మెడను నెమ్మదిగా ముందుకు వంచండి. ఆపై వెనుకకు వంచండి. ఈ ప్రక్రియను 5 నుండి 10 సార్లు చేయండి. దీని వల్ల సెర్వైకల్ నొప్పి తగ్గవచ్చు. ఇది మెడ సౌలభ్యాన్ని పెంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి తలను నెమ్మదిగా కుడి వైపుకు తిప్పండి. కొన్ని సెకన్ల పాటు ఆపండి. ఆ తర్వాత తలను ఎడమ వైపుకు తిప్పండి. రెండు దిశలలో ఒక్కొక్కటి 5 సార్లు చేయండి. ఇది మెడ పక్కని కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది. తలను నెమ్మదిగా కుడి వైపుకు వంచండి (చెవిని భుజం వైపు తీసుకురండి). 10 సెకన్ల పాటు ఆపండి. ఆపై ఎడమ వైపుకు పునరావృతం చేయండి. ఈ ప్రక్రియను 3-4 సార్లు చేయండి. ఈ భంగిమ మీ మెడ స్థానాన్ని మెరుగుపరుస్తుంది. సెర్వైకల్ నొప్పిని తగ్గిస్తుంది. దీన్ని చేయడానికి మీ వీపు, మెడను నిటారుగా ఉంచండి. ఆపై గడ్డాన్ని మెడ వైపు నెమ్మదిగా లోపలికి లాగండి. 5 సెకన్ల పాటు ఆపి, ఆ తర్వాత సాధారణ స్థితికి తిరిగి వెళ్లండి. దీన్ని 10 సార్లు పునరావృతం చేయండి.

## బీపీతో ఇబ్బందిపడుతున్నారా?

రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అరటిపండు.. ప్రతి సీజన్‌లో ప్రతిచోటా సులభంగా లభించే పండు. ఇది ఒక సూపర్ ఫుడ్. వైద్యుల నుండి డైటీషియన్ల వరకు అందరూ రోజూ తినాలని సిఫార్సు చేస్తారు. ముఖ్యంగా బిపి రోగులకు ఇది ఒక దివ్యౌషధం లాంటిది. బీపీ రోగులు రోజూ ఒక అరటిపండు తినాలని వైద్యులు సలహా ఇస్తారు. వైద్యులు ఇచ్చిన ఈ చిన్న సలహా అధిక రక్తపోటు రోగుల జీవితాన్ని మార్చగలదు. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు ఎందుకు అంత ప్రత్యేకమైనదో? అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది సోడియంను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును సహజంగా నియంత్రిస్తుంది. అధిక బీపీకి పొటాషియం సహజ శత్రువు అని వైద్యులు అంటున్నారు. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422ఎగ్ర పొటాషియం ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-రీనల్ ఫిజియాలజీలో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనంలో అధిక పొటాషియం తీసుకోవడం అనుకరణ కాలియురేసిస్, నాట్రియురేసిస్, బీపీని గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. ఎక్కువ సోడియంతో కూడా ప్రయోజనాలను పొందవచ్చు. రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అది కూడా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. బీపీ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండును ఒక పరిపూర్ణ ఆరోగ్య చిరుతిండిగా పరిగణిస్తారు. అరటిపండు రుచికరమైనది మాత్రమే కాదు తక్కువ కేలరీలు, అధిక పోషకాలు కలిగిన పండు కూడా. మీరు దీన్ని ఉదయం ఎప్పుడైనా తినవచ్చు. స్నాక్స్ సమయంలో లేదా నడక తర్వాత. దీనివల్ల శరీరానికి మంచి శక్తి, పోషకాలు లభిస్తాయి. అరటిపండ్లలో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల మనసు కూడా రిలాక్స్‌గా ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటిపండులో ఉండే డైటరీ ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి బూస్టర్‌గా కూడా పనిచేస్తుంది.



# వయసు చిన్నది, క్రికెట్ తెలివి పెద్దది.. డీఆర్ఎస్ పై కెప్టెన్‌ను ఒప్పించిన యంగ్ సెన్సేషన్!

**కెప్టెన్ ఇషాన్ కిషన్‌ను ఒప్పించి డీఆర్ఎస్ తీసుకోమని సూచన**

**రికీ భుయ్ ఔట్‌పై వైభవ్ అంచనా కరెక్ట్ కావడంతో వికెట్**

**సెమీ ఫైనల్‌లో కెప్టెన్‌గానూ ఒక విజయవంతమైన రివ్యూ**

**బ్యాటింగ్‌లోనూ నిలకడగా రాణిస్తున్న ఈ యువ కెరటం**




వయసు 15 ఏళ్లే కావచ్చు, కానీ మైదానంలో అతని క్రికెట్ పరిణతి, వ్యూహాత్మక ఆలోచన సీనియర్లను సైతం ఆశ్చర్యపరుస్తోంది. దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో ఈస్ట్ జోన్ యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ తన అద్భుతమైన క్రికెట్ అవగాహనతో మరోసారి అందరి దృష్టినీ ఆకర్షించాడు. కెప్టెన్ ఇషాన్ కిషన్‌ను ఒప్పించి 'డెసిషన్ రివ్యూ సిస్టమ్' (డీఆర్ఎస్) తీసుకునేలా చేసి, కీలక వికెట్ పడగొట్టడంలో ముఖ్య పాత్ర పోషించాడు. ఈస్ట్ జోన్ తన తొలి ఇన్నింగ్స్‌లో 708 పరుగుల భారీ స్కోరు సాధించడంతో సౌత్ జోన్‌పై తీవ్రమైన ఒత్తిడి నెలకొంది. లక్ష్య ఛేదనకు దిగిన సౌత్ జోన్ ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ముఖేశ్ కుమార్ వేసిన బంతి బ్యాటర్ రికీ భుయ్ బ్యాట్‌ను తాకినట్లు అనిపించినా, ఫీల్డ్ అంపైర్ నాటౌట్‌గా ప్రకటించాడు. అయితే, స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న వైభవ్ సూర్యవంశీ మాత్రం బంతి బ్యాట్‌కు కచ్చితంగా తగిలిందని గట్టిగా నమ్మాడు. 'తీసుకో.. తీసుకో' అంటూ కెప్టెన్ ఇషాన్ కిషన్‌ను పదేపదే కోరాడు. తన వైస్ కెప్టెన్ మీద నమ్మకముంచిన కిషన్ రివ్యూకు వెళ్లాడు. అల్ట్రాఎడ్జ్‌లో బంతి బ్యాట్‌ను తాకినట్లు స్పష్టంగా కనిపించడంతో రికీ భుయ్ పెవిలియన్‌కు చేరాడు. ఇలాంటి అద్భుతమైన క్రికెట్ అవగాహనను వైభవ్ ప్రదర్శించడం ఇదే మొదటిసారి కాదు. సెంట్రల్ జోన్‌తో జరిగిన సెమీ ఫైనల్‌లో కెప్టెన్ ఇషాన్ కిషన్ వేలి గాయంతో మైదానం వీడినప్పుడు, వైభవ్ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. ఆ సమయంలోనూ ఆర్యన్ జుయల్ క్యాచ్ ఔట్‌పై రివ్యూ తీసుకుని సఫలమయ్యాడు. ఆ స్థాయిలో కెప్టెన్‌గా అతను తీసుకున్న తొలి విజయవంతమైన రివ్యూ అదే. అయితే, ఫైనల్‌లో అతని రెండో అంచనా ఫలించలేదు. మహమ్మద్ కౌనైన్ ఖురేషీ బౌలింగ్‌లో దేవదత్ పడిక్కల్ ప్యాడ్లకు బంతి తగలడంతో, ఎల్బీడబ్ల్యూ కోసం మరోసారి కిషన్‌ను రివ్యూకు ఒప్పించాడు. కానీ, బాల్ ట్రాకింగ్‌లో బంతి వికెట్లను మిస్ అవుతున్నట్లు తేలడంతో ఈస్ట్ జోన్ ఒక రివ్యూను కోల్పోయింది. అయినప్పటికీ పడిక్కల్ (62) వికెట్‌ను ముఖేష్ కుమార్ తీయడంతో సౌత్ జోన్ 128/3 స్కోరు వద్ద నిలిచింది. ఈస్ట్ జోన్ భారీ స్కోరులో ఇషాన్ కిషన్ (270) మారథాన్ ఇన్నింగ్స్‌తో పాటు శిఖర్ మోహన్ (85), అభిమన్యు ఈశ్వరన్ (72), కుమార్ కుశాగ్ర (101) రాణించారు. వైభవ్ సూర్యవంశీ కూడా కేవలం 37 బంతుల్లో 44 పరుగులు చేసి తన వంతు పాత్ర పోషించాడు. క్వార్టర్ ఫైనల్‌లో 8 పరుగులే చేసినప్పటికీ, సెమీ ఫైనల్‌లో 92 పరుగులతో ఫామ్‌లోకి వచ్చాడు. మొత్తంగా నాలుగు ఇన్నింగ్స్‌లలో 46 సగటుతో 184 పరుగులు చేశాడు. సీనియర్ డొమెస్టిక్ క్రికెట్‌లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్న ఈ యువ కెరటం.. కేవలం పరుగులతోనే కాకుండా, తన అమోఘమైన క్రికెట్ వ్యూహాలతోనూ ఈస్ట్ జోన్‌కు అమూల్యమైన ఆస్తిగా మారుతున్నాడని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అలాంటప్పుడే నా బెస్ట్ గేమ్ బయటకొస్తుంది.. ఇషాన్ కిషన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఇషాన్ కిషన్ 270 పరుగులు**

**దులీప్ ట్రోఫీలో ఎనిమిదో అత్యధిక వ్యక్తిగత స్కోరు**

**ఒత్తిడిలోనే తన బెస్ట్ గేమ్ బయటకు వస్తుందన్న కిషన్**

**జట్టు లక్ష్యాలను చిన్న భాగాలుగా చేసుకుని ఆడినట్లు వెల్లడి**

కీలక మ్యాచ్‌లలో ఒత్తిడి పెరిగినప్పుడే తనలోని అత్యుత్తమ ఆట బయటకు వస్తుందని భారత బ్యాటర్, ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్ అన్నాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్‌పై 270 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడిన తర్వాత అతడు తన ఆటతీరుపై ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. చెపాక్‌లో జరిగిన మ్యాచ్‌లో కిషన్ 334 బంతుల్లో 270 పరుగులు చేశాడు. ఇందులో 30 ఫోర్లు, 7 సిక్సర్లు ఉన్నాయి. అతడి ఇన్నింగ్స్‌తో ఈస్ట్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 708 పరుగుల భారీ స్కోరు సాధించింది. దులీప్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక వ్యక్తిగత స్కోర్ల జాబితాలో కిషన్ 270 పరుగులు ఎనిమిదో స్థానంలో నిలిచాయి. పెద్ద మ్యాచ్‌లలో ఒత్తిడి తన ఆటకు మరింత ఉపయోగపడుతుందని కిషన్ చెప్పాడు. వికెట్లు త్వరగా పడిపోయిన సందర్భాల్లో కూడా తాను బ్యాటింగ్‌ను ఆస్వాదిస్తానన్నాడు. ప్రశాంతంగా ఉంటూనే దూకుడుగా ఆడటం తనకు బాగా కలిసొస్తుందని వివరించాడు. తన వ్యక్తిగత స్కోరుపై కాకుండా జట్టు లక్ష్యంపై దృష్టి పెట్టినట్లు కిషన్ తెలిపాడు. 400 పరుగులు పూర్తయితే ముందుగా 450కి చేరుకోవాలని.. తర్వాత 500 పరుగుల లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు చెప్పాడు. ఇలా చిన్న చిన్న లక్ష్యాలుగా విడగొట్టుకోవడం వల్లే సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడగలిగానన్నాడు. చెపాక్‌లో పరిస్థితులు బ్యాటర్లకు అంత సులభంగా లేవని కిషన్ చెప్పాడు. మైదానం ఒకవైపు బౌండరీ చాలా దూరంగా ఉండటంతో షాట్లకు ఎక్కువ శ్రమ పెట్టాల్సి వచ్చిందన్నాడు. బంతి మెత్తబడటంతో బౌండరీలు సాధించడం మరింత కష్టంగా మారిందని తెలిపాడు. మహ్మద్ సిరాజ్ షార్ట్ బాల్స్ వేసినప్పుడు వికెట్ కోల్పోకుండా ఉండేందుకు తన బ్యాటింగ్ భంగిమను మార్చుకున్నట్లు కిషన్ చెప్పాడు. బంతిని బలంగా కొట్టే ప్రయత్నంలో వికెట్ చేజారకుండా జాగ్రత్త పడ్డానన్నాడు. కుమార్ కుషాగ్రతో కలిసి కిషన్ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. కుషాగ్ర 132 బంతుల్లో 101 పరుగులు చేశాడు. ఆ తర్వాత కూడా కిషన్ అదే జోరును కొనసాగించాడు. 270 పరుగుల వద్ద లాంగ్‌ఆన్ సమీపంలో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ట్రిపుల్ సెంచరీకి అతడు 30 పరుగుల దూరంలో నిలిచిపోయాడు. తన భారీ ఇన్నింగ్స్‌లో షాట్లు ఆడేందుకు పెద్దగా రిస్క్ తీసుకోలేదని కిషన్ చెప్పాడు. సరైన బంతులను ఎంచుకుని ఆడటం తనకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందన్నాడు.



# దులీప్ ట్రోఫీ ఫైనల్: షమీ, ముకేశ్ దెబ్బ.. పీకల్లోతు కష్టాల్లో సౌత్ జోన్




**దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో మూడో రోజూ ఈస్ట్ జోన్ ఆధిపత్యం**

**షమీ, ముకేశ్ కుమార్ ధాటికి సౌత్ జోన్ బ్యాటింగ్ కుదేలు**

**466 పరుగుల భారీ ఆధిక్యంలో నిలిచిన ఈస్ట్ జోన్**

**కెప్టెన్ తిలక్ వర్మ ఒంటరి పోరాటం.. మిగతా బ్యాటర్లు విఫలం**

దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో సౌత్ జోన్‌పై ఈస్ట్ జోన్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. స్టార్ బౌలర్లు మహమ్మద్ షమీ, ముకేశ్ కుమార్ అద్భుత ప్రదర్శనతో చెలరేగడంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి సౌత్ జోన్ పీకల్లోతు కష్టాల్లో పడింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ ఇంకా 466 పరుగుల భారీ ఆధిక్యంలో కొనసాగుతోంది. ఈస్ట్ జోన్ తన తొలి ఇన్నింగ్స్‌లో 708 పరుగుల భారీ స్కోరు సాధించగా, అనంతరం ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌత్ జోన్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. కెప్టెన్ తిలక్ వర్మ (56లి) అజేయంగా నిలిచి ఒంటరి పోరాటం చేస్తుండగా, దేవదత్ పడిక్కల్ (62) హాఫ్ సెంచరీతో రాణించాడు. అయినప్పటికీ, కీలక సమాయాల్లో బ్యాటర్లు బాధ్యతారాహిత్యంగా వికెట్లు పారేసుకోవడం సౌత్ జోన్‌ను దెబ్బతీసింది. ఈస్ట్ జోన్ బౌలర్లు పాత బంతితోనూ అద్భుతంగా రాణించారు. ముఖ్యంగా రివర్స్ స్వింగ్‌తో సౌత్ జోన్ బ్యాటర్లను తీవ్రంగా ఇబ్బంది పెట్టారు. షమీ, ముకేశ్ కుమార్ చెరో రెండు వికెట్లు పడగొట్టి సౌత్ జోన్ పతనానికి కారకులయ్యారు. రికీ భుయ్, స్మరణ్ రవిచంద్రన్ వికెట్ల విషయంలో డీఆర్ఎస్ ఈస్ట్ జోన్‌కు అనుకూలంగా వచ్చింది. నారాయణ్ జగదీశన్, దేవదత్ పడిక్కల్ వంటి కీలక బ్యాటర్లు అనవసర షాట్లకు ప్రయత్నించి పెవిలియన్ చేరారు. మొత్తం మీద, ఇషాన్ కిషన్ (270) డబుల్ సెంచరీకి తోడు బౌలర్లు కూడా రాణించడంతో ఈస్ట్ జోన్ మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. తిలక్ వర్మ క్రీజులో ఉన్నప్పటికీ, సౌత్ జోన్ ఈ మ్యాచ్‌లో ఓటమి నుంచి గట్టెక్కడం దాదాపు అసాధ్యంగానే కనిపిస్తోంది.

# ఆసియా కప్ ట్రోఫీ వద్దు.. భారత్‌ను ఓడించాలన్న పాక్ అభిమాని.. టీమిండియా ఫ్యాన్స్ కౌంటర్

మహిళల ఆసియా కప్ 2026 టోర్నీ సందర్భంగా పాకిస్థాన్‌కు చెందిన ఓ అభిమాని చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. దీనిపై భారత క్రికెట్ అభిమానులు తమదైన శైలిలో ధీటుగా బదులిస్తున్నారు. దుబాయ్ వేదికగా హాంగ్‌కాంగ్‌తో జరిగిన ఆఖరి గ్రూప్ మ్యాచ్‌లో 72 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిన పాకిస్థాన్ మహిళల జట్టు సెమీ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం పాక్ జట్టు హెడ్ కోచ్ వహాబ్ రియాజ్‌తో ఓ అభిమాని మాట్లాడుతూ, "మాకు ఆసియా కప్ ట్రోఫీ అవసరం లేదు, భారత జట్టును ఓడిస్తే చాలు" అని కోరాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వ్యాఖ్యలపై టీమిండియా అభిమానులు ఘాటుగా స్పందిస్తున్నారు. "వారు క్రికెట్‌ను యుద్ధంలా, యుద్ధాన్ని ఆటలా పరిగణిస్తారు. కానీ రెండు చోట్లా వారికి ఓటమి తప్పదు" అని ఒకరు వ్యాఖ్యానించగా, "మొన్నటి ఓటమి షాక్ ఇంకా సరిపోలేదా? ఫైనల్‌కు రండి, ఈసారి టీమిండియా అంతకంటే గట్టిగా బుద్ధి చెబుతుంది" అంటూ మరొక అభిమాని ఎద్దేవా చేశాడు. ప్రస్తుతం భారత్, పాకిస్థాన్ జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. సెప్టెంబర్ 10న జరగనున్న సెమీస్‌లో బంగ్లాదేశ్ లేదా యూఏఈ విజేతతో భారత్ తలపడనుంది. మరో సెమీ ఫైనల్‌లో పాకిస్థాన్ జట్టు శ్రీలంకను ఢీకొట్టనుంది. ఈ రెండు మ్యాచుల్లోనూ భారత్, పాకిస్థాన్ విజయం సాధిస్తే, సెప్టెంబర్ 13న జరిగే ఫైనల్‌లో దాయాదుల మధ్య మరో హై వోల్టేజ్ పోరు ఖాయం కానుంది.



హంస కలం వార్త

## వివాదాల తర్వాత మళ్లీ కలిశారు.. రవి మోహన్ సినిమాకు కెనీషా సంగీతం!



కొన్ని నెలల క్రితం వివాదాల కారణంగా సోషల్ మీడియాకు, సంగీత ప్రపంచానికి దూరమైన సంగీత దర్శకురాలు కెనీషా ఫ్రాన్సిస్ మళ్లీ రీఎంట్రీ ఇచ్చారు. రవి మోహన్ దర్శకత్వం వహిస్తున్న 'యాన్ ఆర్డినరీ మ్యాన్' చిత్రానికి ఆమె సంగీత దర్శకురాలిగా పనిచేయనున్నారు. గతంలో వీరిద్దరి మధ్య ఉన్న సంబంధంపై తీవ్ర దుమారం రేగిన నేపథ్యంలో, ఇప్పుడు వృత్తిపరంగా వీరిద్దరూ కలిసి పనిచేస్తుండటం చర్చనీయాంశమైంది.రవి మోహన్ స్టూడియోస్ సోమవారం ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. "సంగీత ప్రపంచంలోకి ఒక కొత్త స్వరం.. ఒక సరికొత్త అధ్యాయం. మీకు తెలిసిన కళాకారిణిని మీరు ఎన్నడూ వినని రీతిలో మళ్లీ పరిచయం చేస్తున్నాం. 'యాన్ ఆర్డినరీ మ్యాన్' చిత్రబృందంలోకి కెనీషాకు స్వాగతం" అని పేర్కొంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీనిపై కెనీషా స్పందిస్తూ.. "నాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు. నా అత్యుత్తమ సంగీతాన్ని ఈ చిత్రానికి అందిస్తానని హామీ ఇస్తున్నాను" అని తెలిపారు. మే నెలలో రవి మోహన్‌తో సాన్నిహిత్యంపై వచ్చిన విమర్శల నేపథ్యంలో, కెనీషా సోషల్ మీడియాకు దూరమవుతున్నట్లు ప్రకటించారు. తన వాదనను వినిపించే అవకాశం ఎవరూ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, సంగీతానికి, సామాజిక జీవనానికి స్వస్తి పలుకుతున్నట్లు అప్పట్లో వెల్లడించారు. "దేవుడు గెలిచే వరకు నేను ఆన్‌లైన్‌లోకి రాను. స్త్రీవాదం గెలిచింది, సంతోషం ఓడిపోయింది" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు అప్పట్లో సంచలనం సృష్టించాయి.

## యశ్ 'టాక్సిక్'కు ఊహించని షాక్.. 150 కోట్ల నుంచి 30 కోట్లకు పడిపోయిన ఓటీటీ డీల్?

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా, గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో వచ్చిన పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'. 'కేజీఎఫ్ 2' లాంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత యశ్ నటించిన సినిమా కావడంతో దీనిపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, థియేటర్లలో ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఈ ప్రభావం ఇప్పుడు సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులపై తీవ్రంగా పడినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. విడుదలకు ముందు కోట్లు కుమ్మరించేందుకు సిద్ధపడిన ఓటీటీ సంస్థలు, ఇప్పుడు ముఖం చాటేస్తున్నాయని సమాచారం.విడుదలకు ముందు 'టాక్సిక్' సినిమాకున్న హైప్‌ను క్యాష్ చేసుకునేందుకు ఓ ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ డిజిటల్ హక్కుల కోసం ఏకంగా రూ.150 కోట్లు ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది. యశ్ క్రేజ్, సినిమాలో స్టార్ హీరోయిన్లు, బోల్డ్ కంటెంట్‌తో కూడిన టీజర్ వంటి అంశాలు ఈ భారీ ఆఫర్‌కు కారణంగా నిలిచాయి. అయితే, థియేటర్లలో సినిమా బ్లాక్‌బస్టర్ అయితే డిజిటల్ రైట్స్ విలువ రూ.200 కోట్లకు పైగా పలుకుతుందని భావించిన నిర్మాతలు ఆ ఆఫర్‌ను తిరస్కరించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.కానీ, బాక్సాఫీస్ వద్ద సినిమా ఫలితం తారుమారు కావడంతో ఇప్పుడు ఓటీటీ లెక్కలు పూర్తిగా మారిపోయాయి. తాజా సమాచారం ప్రకారం ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ సినిమా డిజిటల్ హక్కుల కోసం కేవలం రూ.30 కోట్లు మాత్రమే ఆఫర్ చేసినట్లు ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. విడుదలకు ముందు వచ్చిన ఆఫర్‌తో పోలిస్తే ఇది దాదాపు ఐదో వంతు మాత్రమే. సినిమా ఫలితం ఓటీటీ మార్కెట్‌ను ఎంతలా ప్రభావితం చేస్తుందో చెప్పడానికి ఇదే నిదర్శనమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ రూ.150 కోట్ల ఆఫర్, ప్రస్తుత రూ.30 కోట్ల డీల్‌పై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు, ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికెట్ లభించడం శాటిలైట్ హక్కుల విషయంలో కొత్త సమస్యలు తెచ్చిపెట్టింది. బోల్డ్ కంటెంట్ కారణంగా సినిమాను యథాతథంగా టీవీలో ప్రసారం చేయడం కష్టం. అందుకే, కుటుంబ ప్రేక్షకుల కోసం కొన్ని సన్నివేశాలను తొలగించి లేదా మార్పులు చేసి, ప్రత్యేకంగా ఓ వెర్షన్‌ను సిద్ధం చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అవసరమైతే ఓటీటీ కోసం కూడా మరో వెర్షన్‌ను రూపొందించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.









## చిరు కూతురు 'అమ్ములు'గా అనశ్వర.. 'కాకా' నుంచి ఫస్ట్ లుక్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న భారీ చిత్రం 'కాకా' నుంచి కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో చిరంజీవి కూతురిగా నటిస్తున్న మలయాళ నటి అనశ్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. నేడు ఆమె పుట్టినరోజు సందర్భంగా 'అమ్ములు' పాత్రను పరిచయం చేస్తూ ఈ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.విడుదలైన పోస్టర్‌లో అనశ్వర రాజన్ మెడికల్ కాలేజీ విద్యార్థినిగా అమాయకమైన లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. ఆమె నవ్వుతూ కనిపిస్తుండగా, వెనుక రక్షణ కవచంలా మెగాస్టార్ చిరంజీవి నీడ కనిపిస్తోంది. ఈ పోస్టర్ కూతురి జీవితంలో తండ్రి ప్రాముఖ్యతను, వారి మధ్య ఉండే బలమైన అనుబంధాన్ని తెలియజేసేలా ఉంది. సినిమాలో ఆమె పాత్ర కథాగమనంలో చాలా కీలకమని చిత్ర యూనిట్ పేర్కొంది.తన సహజ నటనతో మలయాళంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న అనశ్వర రాజన్, 'ఛాంపియన్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఇప్పుడు ఏకంగా మెగాస్టార్ సినిమాలో అత్యంత ముఖ్యమైన పాత్రను దక్కించుకోవడం ఆమె కెరీర్‌కు పెద్ద ప్లస్ కానుంది. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో కీలక సన్నివేశాల చిత్రీకరణ వేగంగా జరుగుతోంది. తండ్రీకూతుళ్ల భావోద్వేగాలతో పాటు మాస్ యాక్షన్ అంశాలతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ఇప్పటికే ప్రకటించారు.

Edited, Printed,Published and Owned by **V. Madhusudan chary** , Lake view krishna residency.Flat no 102.Road no 4 Jaya nagarNear Ganesh Mandapam Kukatpally Telangana 500072, Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, **PRGI TGTEL/26/A3129** Cell.No 9966555449